జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
బుధవారం | 26 | మార్చి, 2025 | పేజీలు 7

# రూ. 188.31 కోట్లతో ఖమ్మం నగర బడ్జెట్ ఆమోదం

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- 60 డివిజన్ లలో పన్నుల రీ-అసెస్మెంట్ సర్వే నిర్వహణకు చర్యలు
- ప్లాస్టిక్ రహిత ఖమ్మం నగరంగా తీర్చిదిద్దేందుకు కృషి
- ఖమ్మం నగరం కార్పోరేషన్ బడ్జెట్ ఆమోదం సమావేశంలో పాల్గొన్న కలెక్టర్



6 లో



# భద్రాద్రికి నూతన శోభ..!

- దక్షిణ అయోధ్య భద్రాద్రి అభివృద్ధికి అడుగులు
- టెంపుల్ సిటీగా భద్రాద్రి రామాలయం
- భూ సేకరణకు కాంగ్రెస్ సర్కారు గ్రీన్ సిగ్నల్
- మంత్రి తుమ్మల ప్రత్యేక చొరవతో సీఎం అంగీకారం
- భూసేకరణకు 34 కోట్లు విడుదల చేసిన ప్రభుత్వం
- సీఎం రేవంత్ కు మంత్రి తుమ్మల కృతజ్ఞతలు





**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాద్రి రామయ్య ఆలయం నూతన శోభ సంతరించుకోనుంది. శ్రీరామనవమి సీతారామ కళ్యాణం నేపథ్యంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చొరవతో కాంగ్రెస్ సర్కారు కీలక నిర్ణయం తీసుకుంది. భద్రాద్రి రామయ్య ఆలయ అభివృద్ధికి పూనుకుంది. భద్రాద్రి రామయ్య అభివృద్ధి పనులకు ఆటంకంగా ఉన్న భూ సేకరణకు కాంగ్రెస్ సర్కారు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. భద్రాద్రి ఆలయ భూ సేకరణ సమస్యను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్యమంత్రి కి దృష్టికి తీసుకు వెళ్లగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యుద్ధ ప్రాతిపదికన భూసేకరణ చేపట్టేలా చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రూ 34 కోట్లు నిధులను విరుదల చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో రామ నవమి కి దక్షిణ అయోధ్య టెంపుల్ సిటీకి అడుగులు పడనున్నాయి.

**అడిగిందే తడవుగా ....**

ఆదివారం రోజున ఆలయ ఇఓ, పండితులు ముఖ్య మంత్రి ని కలిసి భద్రాచల సీతారామచంద్రస్వామి శ్రీరామనవమి వేడుకలకు ఆహ్వానం అందించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల గతంలో భద్రాద్రి ఆలయ అభివృద్ధికి రూపొందించిన మాస్టర్ ప్లాన్ ను సీఎంకు వివరించారు. అభివృద్ధి పనులకు భూసేకరణ అడ్డంకిగా మారిందని తుమ్మల సీఎంకు వివరించారు. భూసేకరణ పనులు పూర్తి చేస్తే భద్రాద్రి - మిగతా 7లో

# గిరిజనుల సంస్కృతీ వారసత్వాలకు వేదికగా ట్రైబల్ మ్యూజయం

### గిరి ఉత్పత్తులకు మ్యూజియం ద్వారా మార్కెటింగ్ మంత్రి పొంగులేటి



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** భద్రాచలంలో ట్రైబల్ మ్యూజియం ఏర్పాటుతో గిరిజనుల గొప్ప సంస్కృతి, వారసత్వాన్ని ప్రపంచానికి తెలియజేయడానికి మరింత అవకాశం ఏర్పడిందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. భద్రాచలం ట్రైబల్ మ్యూజియం బ్రోచర్‌ను మంగళవారం నాడు శాసనసభ ఆవరణలో రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ఈ మ్యూజియం గిరిజన సంప్రదాయాలను, వేషభాషలను, జీవన విధానాన్ని మిగతా 7లో



# ధాన్యం కొనుగోళ్లు సజావుగా జరగాలి

- సన్న, దొడ్డు రకం దాన్యం కొనుగోలుకు వేర్వేరు కేంద్రాలు ఏర్పాటు
- తేమ శాతం పరిశీలించి కేంద్రాలకు తీసుకొచ్చేలా చర్యలు
- కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పన
- సన్న రకం ధాన్యాన్ని వ్యవసాయ అధికారులు పక్కాగా ధ్రువీకరించాలి
- ధాన్యం రవాణాకు అవసరమైన వాహనాలను సన్నద్ధం చేయాలి
- ధాన్యం కొనుగోలు సన్నాహక సమావేశంలో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

3 లో

# బెట్టింగులపై ప్రత్యేక దృష్టి

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** ఐపీఎల్ బెట్టింగులపై ప్రత్యేక దృష్టి పెట్టి పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేయాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ అధికారులకు ఆదేశించారు. పోలీస్ కాన్ఫరెన్స్ హాలో పోలీస్ అధికారులతో జరిగిన నేర సమీక్ష సమావేశంలో పోలీస్ స్టేషన్ల వారిగా నమోదైన గ్రేవ్, నాన్ గ్రేవ్,పోక్సో కేసులలో చేసిన దర్యాప్తు, విచారణ స్థితిగతులు, పెండింగ్ మిగతా 5లో

పోలీస్ కమిషనర్ సునీల్ దత్



## ఐకేపీ గ్రామదీపికల అరెస్టు అప్రజాస్వామికం

**మల్లూరు చంద్రశేఖర్ సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు**



**సత్తుపల్లి, మార్చి 25 (ప్రజా జ్యోతి) :** ఐకేపీ గ్రామ దీపికలకు (వి.ఓ.ఏ లు) కనీస వేతనాలు నేరుగా సెర్ఫ్ ద్వారా ఇవ్వాలని కోరుతూ సీఐటీయూ తలపెట్టిన ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్లకుండా ముందస్తుగా బుధవారం ఉదయం వేంసూరు పోలీసులు గ్రామదీపికలను అరెస్టు చేశారు.అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని, అరెస్టులు అప్రజాస్వామి కమని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు మల్లూరు చంద్రశేఖర్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.అరెస్టయిన వారిలో వి.శృంగారం,అల్లి మల్లిశ్వరి,కిన్నెర సుగుణ,కలపాల భవానిలు వున్నారు.

## ఆశా వర్కర్ల యూనియన్ సీఐటీయు ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** సోమవారం రోజు ప్రశాంతంగా హైదరాబాద్లో నిరసన ర్యాలీ చేస్తున్న ఆశా వర్కర్ల ను అక్రమంగా అరెస్టు చేసి వివిధ పోలీసు స్టేషన్లో నిర్బంధించారు.పోలీసులు అరెస్టులు చేసే సందర్భంగా ఆశా వర్కర్ల కు కొంతమంది కి గాయాలు అయ్యాయి. పోలీసులు అక్రమ అరెస్టులకు ఖండిస్తూ ఖమ్మం జడ్పీ సెంటర్ లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ పిన్నింటి రమ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఆశా వర్కర్స్ లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని అడగటానికి వెళ్ళిన ఆశా వర్కర్లను రాష్ట్ర వ్యాప్తంగా అరెస్టులు చేసి హైదరాబాద్లో ఆశా వర్కర్లు అని చూడకుండా కొట్టి అరెస్టు చేయాటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రశ్నించే వారిని చూస్తె బయపడుతున్నారు.పోలీసులతొ అరెస్టులు చేయిస్తున్నారని విమర్శించారు.ఇప్పటికైన ప్రభుత్వం ఆశా యూనియన్ నాయకులతో చర్చలు జరిపి వారి సమస్యలు ఇచ్చిన హామీలను అమలు చేయాలని 18000 ఫిక్స్ వేతనం అసెంబ్లీ సమావేశాలలో ప్రకటించాలని డిమాండ్. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రమణ జిల్లా నాయకులు ఝాన్సీ రమ్య విజయ నిర్మల వెంకటరామమ్మ శశిరేఖ పద్మ విజయ తదితరులు పాల్గొన్నారు.

## వేర్పుల లాలు(లాల్ పాండు)ను పరామర్శించి ఆర్థిక సహాయం అందించిన భూక్యా సురేష్ నాయక్



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** మంగళవారం,ఎదులాపురం మున్సిపాలిటీ, ఎదులాపురం కి చెందిన లాలు(లాల్ పాండు) ఇటీవల అనారోగ్యం తో హాస్పిటల్ లో చికిత్స చేయించుకొని వారి ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్న విషయం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ దృష్టికి రాగ వెంటనే వారి ఇంటికి వెళ్లి వారినీ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 3000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ధైర్యంగా ఉండాలని వారికి కాంగ్రెస్ పార్టీ ఏళ్ల వేళలా అండగా ఉంటుందని మనోధైర్యం చెప్పి భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు కందుకూరు.వెంకట నారాయణ,ఉపేందర్, కళ్లెం. శేశిరెడ్డి ,రమేష్,సురేష్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారులకు మెరుగైన, నాణ్యతమైన విద్యుత్ సరఫరా

**జిల్లా విద్యుత్ శాఖ అధికారి ఇనుగుర్తి శ్రీనివాసాచారి**



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జాతి) :** వినియోగదారులకు మరింత మెరుగైన , నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించే లక్షంగా .. ఖమ్మం.సర్కిల్ పరిధిలో కెపాసిటర్ బ్యాంకులు 184 పెట్టినట్లు సూపెరింటెండింగ్ ఇంజనీర్., ఇనుగుర్తి శ్రీనివాసా చారి. గారు తెలిపారు . ఇప్పటివరకు లైన్ లలో కెపాసిటర్ బ్యాంకులు 60 , 33/11 KV సబ్ స్టేషన్ల వద్ద 124 బ్యాంకులు పెట్టినట్లు వివరించారు . వోల్టేజ్ లో హెచ్చు తగ్గులు లేకుండా ఎంతగానో కెపాసిటర్ బ్యాంకులు ఉపయోగపడుతాయని అన్నారు . కెపాసిటర్ బ్యాంకులు పెట్టడం వలన సబ్ స్టేషన్ , లైన్లలో విద్యుత్ సరఫరాలో ఓవర్ లోడ్ కాకుండా నియంత్రిస్తున్నదన్నారు . సబ్ స్టేషన్ లలో 1. ఎం విఏఆర్, 2. ఎం విఏఆర్ కెపాసిటర్లు పెడుతున్నామని, అలాగే 11 కెవి లైన్లలో 600 కెవిఆర్ కెపాసిటర్లు అమర్చడం వలన పవర్ ఫాక్టర్ మెరుగు పడుతుందని అన్నారు . వ్యవసాయ పంపుసెట్లకు , పారిశ్రామిక ఫీడర్లకు లో వోల్టేజ్ వలన మోటార్లు కాలిపోకుండా ఉండేందుకు కెపాసిటర్ బ్యాంకులు దోహద పడుతాయన్నారు . విద్యుత్ సరఫరా వ్యవస్థలో రీయాక్టివ్ పవర్ కాంపన్సేషన్ ద్వారా power factor (నాణ్యత) ఘననీయంగా మెరుగు పరచడానికి కెపాసిటర్ బ్యాంకులు దోహద పడుతున్నాయని అన్నారు . టెక్నికల్ నష్టాలు ఘననీయంగా తగ్గుతాయాని , పరికరాల మన్నిక కూడా చాల కాలం పెరుగుతుందని అన్నారు. పారిశ్రామిక వినియోగదారులకు కెపాసిటర్లు పెట్టుకోవ డానికి ప్రోత్సహిస్తున్నామని అన్నారు. వీటివలన ట్రాన్స్ఫార్మర్లపై లోడ్ భారం తగ్గి మోటార్లు కాలిపోకుండా మన్నిక పెరుగుతుందని తెలిపారు. వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించే కంకణ బద్ధులై పనిచేస్తున్నామని స్పష్టం చేశారు.

## ఇండియా గేటు వద్ద ఎంఎల్ఏ మట్టా అభిమానాన్ని చాటిన తమ్మిశెట్టి



**సత్తుపల్లి, మార్చి 25 (ప్రజా జ్యోతి)** సత్తుపల్లి మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తమ్మిశెట్టి గణేష్ బాబు కాంగ్రెస్ యూత్ కమిటీ తరపున ఢిల్లీ మంగళవారం వెళ్ళినారు. పని ముగించుకున్న తర్వాత ఇండియా గేటు వద్ద సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఫ్లెక్సీలను చూపిస్తూ తను అభిమానాన్ని ఢిల్లీ ప్రజలకు చాటి చూపెట్టారు. ప్రతి ఒక్కరు తమకున్న అభిమానులను ఏదో ఒక రూపంలో అభిమానాన్ని చాటుకుంటారు గాని, వినూత్నంగా ఢిల్లీ ప్రజలు చూసే విధంగా తన అభిమానాన్ని చాటుకోవడం చాలా ఆదర్శనీయంగా ఉంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మట్టా కుటుంబం అంటేనే తనకు ఎనలేని గౌరవం అని, వారి స్ఫూర్తితోనే మండల అధ్యక్షుడిగా ఎన్నికయ్యానని, భవిష్యత్తులో వారి కోసం ఏ త్యాగం చేయడానికి అయినా సిద్ధంగా ఉన్నానని, అభిమానం వ్యక్తం చేశాడు. ఆయన వెంట ఆలకుంట నరసింహారావు,పరిమి భరత్ లు ఉన్నారు.

## కుటుంబానికి అండగా బీమా బ్యాంక్ మేనేజర్ వేణు



**సత్తుపల్లి, మార్చి 25 (ప్రజా జ్యోతి) :** నేటి సమాజంలో పరిస్థితులు ఎలా మారు తుంటాయో ఎవరూ ఊహించిన పరిస్థితి, కుటుంబ యజమాని కి ఏదైనా ప్రమాదవశాత్తు ప్రమాదం జరిగితే ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో ఉంటుందని,అందుకే ప్రతి ఒక్కరు బీమా చేసి కుటుంబానికి అండగా నిలవాలని పాత సెంటర్లో ఉన్న ఎస్ బి ఐ బ్రాంచ్ మేనేజర్ వేణు అన్నారు. మండల పరిధిలోని తాళమడ గ్రామానికి చెందిన సూర్యకాంతం నవ కిరణ్ గత రెండు నెలల క్రితం పి ఎం జె జె బి వై పథకం కింద 430 రూపాయలతో బీమా చేయించుకున్నాడు. అతను అనారోగ్య పరిస్థితులు మరణించగా,మంగళవారం అతని భార్య నాగలక్ష్మి 2 లక్షల బీమా చెక్కును పంపిణీ చేసినారు. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబం అవటంతో కుటుంబానికి ఎంతో కొంత అండగా భీమా సొమ్ము నిలుస్తుందని,ప్రతి ఒక్కరు భీమా పై అవగాహన పెంచుకొని బీమా చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ వీరాంజనేయులు, సి ఎస్ పి చల్లగుండ్ల వాసంతి ఉన్నారు.

# ఐ.ఎన్.టి.యు.సిలో యువతకు ప్రాధాన్యం వైస్ ప్రెసిడెంట్ రజాక్



**సత్తుపల్లి, మార్చి 25 (ప్రజా జ్యోతి) :** సత్తుపల్లి జే.వి.యర్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టులో ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ మినిమం వేజెస్ అడ్వసరీ బోర్డ్ చైర్మన్ ఆదేశాల మేరకు కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఐఎన్టీయూసీ నూతన కమిటీలలో యువతకు ప్రాధాన్యమిస్తూ ఐఎన్టియుసి యూనియన్ బలోపే తానికి కృషి చేస్తున్నటువంటి కార్యకర్తలకు నియామక పత్రాలు అందజేశారు. ఈ సంద ర్భంగా వైస్ ప్రెసిడెంట్ రజాక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అనుబంధ ఐఎన్టియుసి యూని యన్ ద్వారా మాత్రమే సింగరేణి భవిష్యత్తు ఉంటుందని, రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయ సహకారాలతో , జనక్ ప్రసాద్ నాయకత్వంలో,సింగరేణిలో నూతనంగా బొగ్గు బావులు సాధిస్తామని , సింగరేణి కార్మికుల చిరకాల కోరిక అయినటువంటి సొంత ఇంటి కల,కార్మికుల పెర్క్స్ పై ఆదాయపన్ను రద్దు చేసే విధంగా కృషి చేస్తామని తెలియజేశారు. అదేవి ధంగా 136 సంవత్సరాల చరిత్రలో సింగరేణిలో కాంట్రాక్టు ఉద్యోగులకు 5000 రూపాయలు బోనస్ ఇప్పించిన ఘనత ఐ.ఎన్.టి.యు.సి యూనియన్ సాధించామని తెలియజేశారు. ఐ ఎన్ టి యు సి యూనియన్ సింగరేణి సంస్థ పరి రక్షణ, ఉద్యోగుల సంక్షేమం, ఉద్యోగుల ఆర్థిక ప్రయోజనాలను కాపాడడం, నూతన హక్కుల సాధన విషయంలో ఎల్లప్పుడూ కార్మికుల పక్షాన పోరాటం చేస్తుందని తెలియజేశారు. నూతనంగా కమిటీలో నియమితులైన మైనింగ్ స్టాఫ్ ఇంచార్జ కాజా మొయినుద్దీన్,ఓల్డ్ సిహెచ్పి ఇన్చార్జి చంద్రమౌళి,మైన్స్ కమిటీలో సభ్యునిగా దావూద్ అలీ, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా జనగామ శ్రీనివాస్, నాగేంద్రరావు మరియు ఇతర నాయ కులకు శుభాకాంక్షలు తెలియజేశారు. యూని యన్ బలోపేతానికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్, జాయింట్ సెక్రెటరీ నాగ ప్రకాష్, ఆర్గనై జింగ్ సెక్రటరీ కాసర్ల సమ్మయ్య, సెంట్రల్ కమి టీ నాయకులు సకినాల సమ్మయ్య, రామారావు (ఫిట్ సెక్రెటరీ జె.వి.ఆర్ ఓసి), బాలాజీ (ఫిట్ సెక్రటరీ,కిష్టారం ఓసి) నాగేశ్వరరావు (ఫిట్ సెక్రటరీ, జె.వి.ఆర్ సి.హెచ్.పి ) , జే.వి.ఆర్ ఓసి అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు కోటి, సురేష్ ,ఐ వి రెడ్డి, రామ చందర్, దావూద్, నరేందర్, ఖాజా మొయి నుద్దీన్, రత్నాకర్, కలవల శ్రీనివాస్,పొట్టి కిరణ్ , మురళి, వెంకటస్వామి,జనగామ శ్రీనివాస్, షట్రక్ బాబు ఇతర ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

# సైకిల్ సెల్ అనీమియా వ్యాధిపై అవగాహన

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** సికిల్ సెల్ అనీమియా వ్యాధి పై జిల్లా స్థాయి టి.ఓ.టి.లకు అవగాహన, శిక్షణ కార్యక్రమం – జాతీయ సికిల్ సెల్ అనీమియా ఎలిమినేషన్ మిషన్ వారి గైడెన్స్ ప్రకారం జిల్లా వైద్య ఆరోగ్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రధాన ఆసుపత్రి, పి.హెచ్.సి, యూ.పి.హెచ్.సి.లలో విధులు నిర్వర్తిస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్లు, డాక్టర్లు, లాబ్ టెక్నీషియన్లు, ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ టీచర్లకు ఒకరోజు 'సికిల్ సెల్ అనీమియా వ్యాధిపై అవగాహన మరియు శిక్షణ కార్యక్రమం' ను సికిల్ సెల్ నోడల్ ఆఫీసర్, కీటకజనీత వ్యాధుల నియంత్రణాధికారి డా. వెంకట రమణ ఆధ్వర్యంలో నిర్వహించగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డా. బి.కళావతి బాయి ముఖ్య అతిధిగా పాల్గొని సికిల్ సెల్ వ్యాధి నివారణకు కీలకమైన సందేశాన్ని ఇచ్చారు. సికిల్ సెల్ అనీమియా అనేది వారసత్వంగా వచ్చే జన్యుపరమైన రక్త రుగ్మత, ఇది అసాధారణ ఎర్ర రక్త కణాలు మరియు రక్తహీనతకు దారితీసే జన్యుపరమైన మార్పుల (ఉత్పరివర్తనలు) వల్ల వస్తుంది. సికిల్ సెల్ అనీమియాలో ఎర్రరక్త కణాలు అసాధారణమైన 'సి-ఆకారపు లేదా సికిల్-ఆకారం లోకి జన్యు పరివర్తన (మార్పు) చెందుతాయి'. జిల్లాలో మనం సికిల్ సెల్ పేషంట్లను, సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రపు మెడికల్ ఆఫీసర్లు ఎ.ఎన్.ఏం.లు , ల్యాబ్ టెక్నీషియన్ల ద్వారా ఇప్పటివరకు 87,448 మంది గిరిజనులకు స్క్రీనింగ్ నిర్వహించగా వ్యాధి తీవ్రత వున్నవారు 5 గురు, క్యారియర్లు 274 మందిని గుర్తించి, సికిల్ సెల్ పోర్టల్ లో వివరాలు నమోదుచేసి, చికిత్సలు అందిస్తున్నామని, వారికి వికలాంగత ధ్రువీకరణ పత్రం ( యూనిక్ డిజాబిలిటీ ఐడెంటీ కార్డ్ ) ఇస్తున్నామని, దానిద్వారా సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులైన విద్యార్థినీ విద్యార్థులకు చదువులలో, ఉద్యోగాలలో కాస్తా అవకాశాలు కల్పించినవారము అవుతామని, వారికి మంచి కౌన్సిలింగ్ ఇచ్చి, ధైర్యం చెప్పి, మంచి చికత్స అందిస్తే మన సేవలకు గొప్ప తృప్తి ఉంటుందని డాక్టర్లను కోరారు. స్టేట్ నుండి శిక్షణ ఇవ్వడానికి డాక్టర్ల టీమ్ వచ్చారని, వారు చెప్పే విషయాలు మనకు మన సర్వీస్ లో చాలా ఉపయోగంగా ఉంటుందని జిలా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డా.బి. కళావతి బాయి తెలిపారు. అడిషనల్ డి.ఎం.హెచ్.ఓ. డా. సైదులు, ప్రోగ్రాం అధికారులు డా.చందు నాయక్, డా.రామరావు సికిల్ సెల్ గురించి తెలిపారు. స్టేట్ సికిల్ సెల్ ట్రైనర్లు డా.మధువరన్, డా.గణేష్ నాయక్, అసిస్టెంట్ ప్రొఫెసర్, నిమ్స్ హాస్పటల్, పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా సికిల్ సెల్ వ్యాధి లక్షణాలు, లాబోరేటరి పరీక్షలు, చికత్సల గురించి క్షుణ్ణంగా వివరించారు. మాస్ మీడియా అధికారి ఎస్.సుబ్రహ్మణ్యం, డిప్యూటి మీడియా అధికారి సాంబశివరెడ్డి, జిల్లా ప్రధాన ఆసుపత్రి అసిస్టెంట్ ప్రొఫెసర్లు, పి.హెచ్.సి. మెడికల్ ఆఫీసర్లు, ట్రైబల్ వెల్ఫేర్ టీచర్లు, ల్యాబ్ టెక్నీషియన్లు పాల్గొన్నారు.




# ధాన్యం కొనుగోలు సజావుగా జరిగాలి

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** యాసంగి మార్కెటింగ్ సీజన్ లో ఖమ్మం జిల్లాలో సజావుగా ధాన్యం కొనుగోలు జరిగేలా పటిష్ట కార్యాచరణ రూపొందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం భక్త రామదాసు కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు సన్నాహక సమావేశంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ లో ధాన్యం కొనుగోలు ఖమ్మం జిల్లాలో విజయవంతంగా జరిగిందని అభినందించారు. రైతు కోసం పనిచేస్తున్నామనే అంశాన్ని ప్రతి ఒక్కరు జ్ఞాపకం పెట్టుకోవాలని కలెక్టర్ సూచించారు. రైతులు పండించిన వరి పంట విస్తీర్ణం, పంట కోతల సమయం, కొనుగోలు కేంద్రాలకు ఎప్పుడు పంటలు తీసుకుని వస్తారనే అంశం వ్యవసాయ శాఖ ప్రణాళిక బద్ధంగా షెడ్యూల్ చేయాలని అన్నారు. సన్న రకం, దొడ్డు రకం ధాన్యం కొనుగోలుకు వేర్వేరు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో వచ్చే ధాన్యం అంచనా ప్రకారం అవసరమైన వెయింగ్, తేమ యంత్రాలు, ప్యాడీ క్లీనర్, టార్ఫాలిన్, గన్ని సంచులు మొదలైన మౌళిక వసతులు ఉండేలా చూడాలని అన్నారు.వేయింగ్ యంత్రాలను, తేమ యంత్రాల పని తీరు చెక్ చేసి సర్టిఫై చేయాలని అన్నారు. త్రాగు నీరు, విద్యుత్ సరఫరా, లైట్లు మొదలగు సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. వేసవి దృష్ట్యా త్రాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలని, చల్లని త్రాగు నీరు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, అవసరమైన మేర ఓఆర్ఎస్ ప్యాకేట్లు పెట్టుకోవాలని అన్నారు. వడదెబ్బ తగిలితే వారికి ప్రాథమిక చికిత్స అందించే ఏర్పాటు చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన టెంట్లను ఏర్పాటు చేయాలని అన్నారు. రైతులు పండించిన సన్న రకం ధాన్యాన్ని వ్యవసాయ విస్తరణ అధికారులు సర్టిఫై చేయాలని కలెక్టర్ సూచించారు. గ్రామాలలోనే తేమ యంత్రాలు అందుబాటులో పెట్టి, తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు కేంద్రాలకు తీసుకుని వచ్చేలా చూడాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ముందుగా రైతులకు బస్తాలు ఇవ్వడానికి వీలు లేదని అన్నారు. కొనుగోలు సమయంలో మాత్రమే రైతులకు బస్తాలు ఇవ్వాలని అన్నారు. కొనుగోలు కేంద్రంలో అందుబాటులో ఉన్న బస్తాల వివరాలను ఎప్పటికప్పుడు నోటీసు బోర్డులో అప్ డేట్ చేయాలని అన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత వెంటనే వివరాలను ట్యాబ్ ఎంట్రీ చేసేలా చూడాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలకు నూతన సిమ్ కార్డులను అందించి డేటా ఎంట్రీ సత్వరం జరిగేలా చూడాలని అన్నారు. రైతులకు 48 గంటల వ్యవధిలో డబ్బులు జమ అయ్యేలా చూడాలని అన్నారు. రైస్ మిల్లులో ఎట్టి పరిస్థితుల్లోనూ తాళ్ళు కట్ చేయడానికి వీలు లేదని, నాణ్యతను కొనుగోలు కేంద్రాల దగ్గరే పరిశీలించి పంపాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద, రైస్ మిల్లుల వద్ద ఎక్కడ హమాలీల కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు ఒకేసారి జరుగుతున్న నేపథ్యంలో రవాణా వాహనాలకు ఇబ్బందులు రాకుండా మందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే రైస్ మిల్లులకు తరలించేలా పటిష్ట వ్యవస్థ ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సరిహద్దు ప్రాంతాలలో ఇతర రాష్ట్రాల నుంచి సన్న రకం ధాన్యం రాకుండా చూడాలని అన్నారు. అనంతరం వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ద్వారా రైతులందరికీ విజ్ఞప్తి పేరున రబీ వ్యవసాయ మార్కెటింగ్ సీజన్ కు సంబంధించిన కనీస మద్దతు ధరలు తెలిపే కరపత్రాన్ని జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ సన్యాసయ్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ జి. శ్రీలత, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీం, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, జిల్లా సహకార అధికారి గంగాధర్, ప్రత్యేక అధికారులు, సెంటర్ ఇన్చార్జి లు ఐ.కె.పి., సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## వ్యక్తి మృతి : నివాళులర్పించిన మట్టా

**సత్తుపల్లి, మార్చి 25 (ప్రజా జ్యోతి) :** ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం మండల పరిధిలోని కిష్టారం గ్రామానికి చెందిన పత్తిపాటి వినోద్(30) వ్యక్తిగత పని నిమిత్తం కిష్టారం నుండి యాతాలకుంట వైపు వెళుతుండగా మధ్యలో ద్విచక్ర వాహనం గిన్నెలతోగు వద్ద అదుపుతప్పి,పడిపోయి అక్కడక్కడ వినోద్ మృతి చెందాడు. చీకటి పడటంతో ఎవరో గుర్తించక పోవటం వలన, మంగళవారం ఉదయం కొందరు చూసి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటన స్థలాన్ని చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తీసుకువచ్చారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ దయానంద్ విజయకుమార్ మృతదేహానికి నివాళు లర్పించారు. మృతి గల కారణాలు తెలుసుకొని కుటుంబ సభ్యులకు ఓదార్పునిచ్చారు. మృతుడికి భార్య కుమారుడు కుమార్తె ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## చలివేంద్రాలను ప్రారంభించిన మట్టా



**సత్తుపల్లి, మార్చి 25 (ప్రజా జ్యోతి) :** మండుతున్న వేసవిలో పాదచారులు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతోటి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ నరసింహ చలివేంద్రాలను మంగళ వారం ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాలను సీనియర్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండే ఎండాకాలం వలన పాదచారులు మంచినీటి కి ఇబ్బంది పడకుండా ఉండేందుకు, వారి దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటు చేస్తున్నామని, వీటిని సద్విని యోగం చేసుకోవాలని తెలియజేశారు. వీటిని పాత సెంటర్ ఎస్బిఐ బ్యాంక్ ముందు,బస్టాండ్ రింగ్ సెంటర్ నందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,పట్టణ అధ్యక్షుడు చెన్నారావు, చల్లగుండ్ల నరసింహారావు, మట్టా చెన్నారావు, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి,రఫీ,కమల్ పాషా,తోట సుజలా రాణి, ఇమ్మినేని ప్రసాదరావు,దొడ్డ శ్రీనివాసరావు,గండ్ర విజయ సారథి రెడ్డి , పింగలీ సామేలు, నరేందర్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** మంగళవారం ఖమ్మం నగరంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రంథాలయంలో ఉన్న ఆర్.ఓ. వాటర్ ప్లాంట్, టాయిలెట్స్, నూతనంగా నిర్మించిన ప్రహరీగోడ ను పరిశీలించారు. ఆవరణ మొత్తం చదును చేసి మొక్కలను పెంచాలని అధికారులకు సూచించారు.అనతరం పోటీ పరీక్షలకు సిద్దం అవుతున్న అభ్యర్థులతో జిల్లా కలెక్టర్ ముచ్చటించారు.. ఏ పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్నారు, ఎటువంటి పుస్తకాలు కావాలో వివరాలు అందిస్తే పది రోజుల్లో అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## జువాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు డాక్టరేట్



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక ఎస్.ఆర్.బి.జి.ఎన్.ఆర్ ప్రభుత్వ కళాశాల జువాలజీ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న బూర్గుల కవిత కు కాకతీయ విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.మొహ్మద్ జాకిరుల్లా అభినందన పూర్వక ప్రకటన లో తెలిపారు కే.యు జంతు శాస్త్ర విభాగం ప్రొఫెసర్ మామిడాల ఇస్తారి పర్యవేక్షణలో "ఎక్ట్రక్షన్, ఐసోలేషన్ అండ్ క్యారక్టరైజేశన్ ఆఫ్ బయో యాక్టీవ్ ప్రిన్సిపుల్స్ ఫ్రం కేలట్రోపిస్ ప్రోసీరా రూట్ ఎక్ట్రాక్ట్ అండ్ ఎవాల్యూయేషన్ ఆఫ్ ఇట్స్ యాంటి బ్యాక్టీరియల్ పొటేన్షియల్ అగైన్స్ట హ్యూమన్ పాతోజినిక్ బ్యాక్టీరియా" అనే అంశంపై పరిశోధనా సిద్ధాంత గ్రంధాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా,డా. కవితను కళాశాల జువాలజీ విభాగాధిపతి డా.సునంద,వైస్ ప్రిన్సిపాల్స్ ఏ.ఎల్.ఎన్.శాస్త్రి,డా.బానోత్ రెడ్డి వివిధ విభాగాల అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

## ఖమ్మం నగరంలో కోతుల పట్టివేత

**అటవీ ప్రాంతానికి తరలింపు ఖమ్మం**



**ప్రతినిధి ప్రజా, (జ్యోతి ఖమ్మం) :** నగరంలో ప్రజలకు అసౌకర్యం కలిగిస్తున్న కోతుల సమస్యను పరిష్కరించేందుకు నగర పాలక సంస్థ ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఈ మేరకు నగర పాలక సంస్థ పరిధిలోని 16 డివిజన్లలో పట్టుబడిన 211 కోతులను ఈరోజు ఇల్లందు అటవీ ప్రాంతానికి సురక్షితంగా తరలించడం జరుగుతోంది.పట్టణ పరిసరాల్లో కోతుల వల్ల ఏర్పడుతున్న ఇబ్బందులను నివారించడంతో పాటు, వాటిని సహజ నివాస ప్రాంతాలకు తరలించి జీవ వైవిధ్యాన్ని కాపాడే దిశగా అధికారులు చర్యలు తీసుకున్నారు.

## ఘనంగా అభయాంజనేయ స్వామి దేవాలయం వార్షికోత్సవం..

**తల్లాడ, మార్చి 25 (ప్రజా జ్యోతి న్యూస్):** తల్లాడ మండలంలోని మల్లవరం పంచాయతీ పరిధిలోని గంగదేవి పాడు గ్రామంలో ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం పదో వార్షికోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామానికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ రవికుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తొలుత ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావుతో పాటు నాయకులు దుగ్గిదేవర వెంకట్ లాల్, ఆపతి వెంకట రామారావులను ఆయన శాలువాలతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు రావుల గోపి గౌడ్, స్థానిక నాయకులు రేగళ్ల సత్యం, శ్రీను, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# పాఠకులకు అవసరమైన వసతుల కల్పనకు కృషి

### కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

### పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను అందుబాటులో పెట్టాలి

### గ్రంధాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** పాఠకులకు జిల్లా కేంద్రంలో ఉన్న గ్రంథాలయంలో అవసరమైన వసతుల కల్పనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ఉన్న గ్రంథాలయాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. గ్రంథాలయంలో ఉన్న ఆర్.ఓ. వాటర్ ప్లాంట్, టాయిలెట్స్, నూతనంగా నిర్మించిన ప్రహరీగోడ ను పరిశీలించారు. ఆవరణ మొత్తం చదును చేయాలని అన్నారు. మొక్కలను పెంచాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలో ఉన్న పాఠకులతో, పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్న అభ్యర్థులతో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ముచ్చటించారు. ఏ పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్నారు, ఎటువంటి పుస్తకాలు కావాలో వివరాలు అందిస్తే పది రోజుల్లో అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. పోటీ పరీక్షలకు సంబంధించి ప్రతి సంవత్సరం అప్ డేట్ అయిన పుస్తకాలను ఉంచాలని, ఎప్పటికప్పుడు పాతవి మార్చాలని, పాఠకులు యువకులతో చర్చించి పోటీ పరీక్షలకు సిద్ధం అయ్యేందుకు ప్రతి విభాగం వారీగా అవసరమైన పుస్తకాల జాబితాను తయారు చేసి వెంటనే అందించాలని కలెక్టర్ గ్రంథాలయ నిర్వాహకులకు సూచించారు. గ్రంథాలయంలో ఈ- లైబ్రరీ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, అవసరమైన కంప్యూటర్లు, హెడ్ సెట్ లను అందిస్తామని, ఇంటర్నెట్ కనెక్షన్ ఏర్పాటు చేసి పాఠకులకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. లైబ్రరీలో పాఠకులందరికీ 15 రోజులలో ఐడి కార్డులు అందించాలని కలెక్టర్ సూచించారు. జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించుకున్న తర్వాత ఇతరులకు సహాయం చేయాలనే దృక్పథం ఉండాలని కలెక్టర్ తెలిపారు. మరో నలుగురికి సహాయం చేసినప్పుడు వచ్చే సంతృప్తి అధికంగా ఉంటుందని అన్నారు. సమాజంలో మనం కోరుకునే మార్పు సాధనకు మనం కృషి చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ లైబ్రరీ పరిశీలన సందర్భంగా లైబ్రరీ కార్యదర్శి వి. అర్జున్, లైబ్రరీయన్ లు కె. రవిబాబు, బి. బాబు రావు, క్లర్క్ విజయ్ భాస్కర్, పాఠకులు, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

# ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ, ప్రజావేదిక


**కారేపల్లి, మార్చి 25, (ప్రజా జ్యోతి) :** సింగరేణి మండల వ్యాప్తంగా ఏప్రిల్ 2023 నుంచి మార్చి 2024 వ సంవత్సరం వరకు జరిగిన ఉపాది హామీ పనులపై మంగళవారం సామాజిక తనిఖీ ప్రజా వేదిక సింగరేణి మండల ప్రజాపరిషత్ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించారు. ఈ తనిఖీలలో పలు గ్రామ పంచాయతీల నివేదికల్లో అవకతవకలు జరిగినట్లు అధికారులు గుర్తించారు.దీనికి సంబంధించిన వివరాల్లోకి వెళితే మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనులపై 16వ విడత సామాజిక తనిఖీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి డీఆర్డీవో ఏపీడి చుంచు శ్రీనివాసరావు ప్రిసైడింగ్ అధికారిగా వ్యవహరించారు.2023 ఏప్రిల్ 1 నుంచి 2024 మార్చి 31 వరకు మండలంలోని 41 గ్రామపంచాయతీలలో గల గ్రామాల్లో చేపట్టిన వివిధ పనులపై నివేదికలను డిఆర్పిలు చదివి వినిపించారు.మండలంలో మొత్తం రూ.7,45,39,985 కోట్లు ఖర్చు చేయగా కూలీలకు రూ.7.08,53,153 సామగ్రికీ రూ.36,86,832 చెల్లింపులు జరిగినట్లు అధికారులు తెలిపారు.ఈ పనులపై క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించగా ఉపాధి హామీ పనులకు మల్టీపర్పస్ వర్కర్లు సైతం హాజరైనట్లు తేలడం,పని దినాలకు మించి ఎక్సెస్ పేమెంట్ కావడం,జరిగిన పని దినాలకు తక్కువ మాస్టర్లు వేయడంతో కూలీలు నష్టపోవడం,సర్వైవల్ రిజిస్టర్లు అప్డేషన్లో లేకపోవడం అధికారులు గమనించారు.మస్టర్లపై సంబంధిత అధికారులు రోల్ కాల్ చేయకపోవడం,కొలతల్లో తేడాలు,మస్టర్లలో కూలీల సంతకాలు,హాజరు లేకుండా వేతనాల చెల్లింపులు,మస్టర్ల హాజరు గణన లెక్కింపులో తప్పిదాలు,పని ప్రదేశం



తేడాలు,అర్హత లేని వారికి పని కల్పించి మస్టర్లు వేసి వేతనాలు చెల్లించడం,కూలీలకు ఇతర మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయకుండా ఖర్చులు రాయడం,వేసిన మొక్కలపై పూర్తిస్థాయిలో సంరక్షణ లేకపోవడం, భారీ స్థాయిలో ఫీల్డ్ పై నాటిన మొక్కలు తక్కువ సంఖ్యలో లెక్కకు తేలడం వంటి తప్పిదాలపైపలు గ్రామపంచాయతీలలో రికవరీకి ఆదేశించినట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపీడి శ్రీదేవి,డివిఓ సక్రియ, ఏవివో పవన్ కుమార్ శాస్త్రి, పర్సనల్ డిఆర్డిఓ శ్రీనివాసరావు,క్వాలిటీ కంట్రోల్ డిఈ వీరయ్య,ఎంపీడీవో సురేందర్,ఎంపీఓ ఏం.రవీందర్ ప్రసాద్, ఎస్ఆర్పీలు గంగరాజు, రజిత,ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవోలు, అజయ్ కుమార్, బానోత్ కోటేశ్వరరావు, ఈసీ సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# జీపును దగ్ధం చేసిన గుర్తు తెలియని వ్యక్తులు

**సత్తుపల్లి, మార్చి 25 (ప్రజా జ్యోతి) :** పెట్రోల్ తో జీపును దగ్ధం చేసిన సంఘటన మండల పరిధిలోని బేతుపల్లి గ్రామంలో సోమవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. బాధితుడు మహమ్మద్ చాంద్ పాషా తెలిపిన వివరాలు ప్రకారం గత రెండు రోజుల క్రితం మహేంద్ర తార్ చీపురు సుమారు నాలుగు లక్షల వ్యయంతో కొనుగోలు చేసినాడు. దానిని తన ఇంటి ముందే ఉంచగా, సోమవారం రాత్రి సుమారు రెండు గంటల మధ్య సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు కారులో వచ్చి జీపు పై పెట్రోల్ పోసి నిప్పంటించారు. ఒక్కసారిగా మంటలు వ్యాపించడంతో చుట్టుపక్కల వారు చూసి బయటకు వచ్చేలోపే గుర్తు తెలియని వ్యక్తులు కార్ లో పరారు అయ్యారు. కారు వెనక ఆటో ఉండటంతో అది కూడా మంటలు వ్యాపించడంతో ఆటో కూడా కాలిపోయింది. బాధితుడు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# మిర్చి రైతులను కేంద్రం ఆదుకోవాలి

## ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డి



**ఖమ్మం (ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** మిర్చి రైతులను కేంద్రం ఆదుకోవాలి. సబ్సిడీ రుణాలు అందించి, నకిలీ విత్తనాల విక్రయాలను నియంత్రించాలి.లోక్ సభలో 377 నిబంధన కింద కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖల మంత్రిని కోరిన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో ఖమ్మం, వరంగల్, మహబూబాబాద్ జిల్లాల్లో మిరప పంట అత్యధికంగా సాగవుతోందని.. అయితే రైతులు అనేక రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కేంద్ర ప్రభుత్వం ఈ సమస్యలను పరిష్కరించాలని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో కోరారు. ఈ మేరకు 377 నిబంధన కింద మిర్చి రైతుల పక్షాన పలు అంశాలను ప్రస్తావించారు.ఆ వివరాలు ఇలా! దేశంలో మిర్చి ఉత్పత్తిలో రాష్ట్రం అగ్రభాగంలో ఉంది. గతేడాది 12.43 లక్షల హెక్టార్లలో మిర్చి సాగు చేయగా 48.29 లక్షల టన్నుల దిగుబడి వచ్చింది. ఖమ్మం, వరంగల్, మహబూబాబాద్ జిల్లాల్లో అత్యధికంగా సాగవుతోంది. తెల్లదోమ, విల్ట్ మరియు ఆకు ముడత వంటి తెగుళ్లతో రైతులు ఇబ్బంది పడుతున్నారు. విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల కోసం అధిక ఖర్చులతో ఆర్థికంగా దెబ్బతింటున్నారు. మార్కెట్ హెచ్చుతగ్గులు, మధ్యవర్తుల దోపిడీతో నష్ట పోతున్నారు. వర్షాభావం, సరైన నీటిపారుదల సదుపాయం లేక, కల్తీ విత్తనాలు, కార్మికుల కొరత, అధిక వ్యయంతో రైతులపై ప్రభావం పడి.. అప్పుల పాలవుతున్నారు.కేంద్ర ప్రభుత్వం స్పందించి..వీడీపీల నియంత్రణ చర్యలు చేపట్టి, సబ్సిడీలు అందించడం, మద్దతు ధర కల్పించడం, నిల్వ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం, తక్కువ వడ్డీకి రుణాలు అందించడం.. వంటి సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నాం.

# ఒకే దేశం, ఒకే ఎన్నికపై అవగాహన

### బీజేపీ తల్లాడ మండల అధ్యక్షులు చల్లా నాగులు..

**తల్లాడ, మార్చి 25 (ప్రజా జ్యోతి న్యూస్):** ఒకే దేశం ఒకే ఎన్నిక పై బిజెపి పార్టీ తల్లాడ మండల అధ్యక్షులు చల్లా నాగులు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం మంగళవారం తల్లాడలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం జిల్లా కార్యదర్శి నాయుడు రాఘవరావు పాల్గొని మాట్లాడారు. దేశంలో ఏటా ఏదో ఒక రాష్ట్రంలో ఎన్నికలు జరుగుతుండటంతో అభివృద్ధికి ఆటంకం కలుగుతోంది. నిరంతర ఎన్నికల వల్ల దేశంపై ఆర్థికంగా భారం పడుతోంది అని 'ఒకే దేశం-ఒకే ఎన్నిక' అనేది కేవలం పరిపాలనా సంస్కరణ మాత్రమే కాదు, భారతదేశ ప్రజాస్వామ్య సంప్రదాయాన్ని మరింత ప్రభావవంతంగా, సజావుగా మార్చే దిశగా కీలక ముందడుగు కూడా అని ఒకే దేశం, ఒకే ఎన్నిక అనేది భారత ప్రభుత్వం పరిశీలనలో ఉన్న ఒక ప్రతిపాదన, ఇది దేశంలోని అన్ని ఎన్నికలను ఒకే రోజు లేదా నిర్దిష్ట సమయ వ్యవధిలో నిర్వహించాలని, ఎన్నికల ఖర్చును తగ్గించి ఇది ప్రజా ధన వృధాను తగ్గిస్తుందని మరియు అభివృద్ధి పనులు సజావుగా సాగేలా చూస్తుందని. "ఒకే దేశం ఒకే ఎన్నిక" అనే కార్యక్రమం భారతదేశంలో ఒకే సారి ఎన్నికలు నిర్వహించుటకు ప్రజాస్వామ్య పరిరక్షణ కొరకు ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వన్ నేషన్ వన్ ఎలెక్షన్ మండల కన్వీనర్ సంగీతం సాయి చంద్, రాయల రమేష్, బాలాజీ నాయక్, వేమారెడ్డి, పులి వెంకటేశ్వర్లు, ఉద్దగిరి రామారావు, చౌడా నాగేశ్వరరావు, వేము అశోక్, కటికీ నరసింహారావు,గురునాధం, సామినేని వెంకటేశ్వరావు,పులి వెంకటేశ్వర్లు, ఇద్దనపూడి శ్రీనివాసరావు పాల్గొన్నారు.



# భారీ డిమాండ్ పలికిన పిండిప్రోలు వారపు సంత

### అప్పాల సుదర్శన్ 30 లక్షల 30 వేలకు వారపు సంత కైవసం

**తిరుమలాయపాలెం, మార్చి 25, (ప్రజా జ్యోతి :** ఖమ్మం జిల్లాతో పాటు చుట్టుప్రక్కల జిల్లాల కు ఎంతో ప్రసిద్ధి గాంచిన తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామ వారపు సంత కు భారీ డిమాండ్ పెరుగుతుంది సుమారు 30 సంవత్సరాల క్రితం పిండిప్రోలు గ్రామంలో సర్పంచ్ గా ఉన్న రాయల నాగేశ్వరావు గ్రామ పెద్దల అంగీకారంతో వారపు సంత ప్రతి శనివారం నిర్వహించేందుకు గ్రామపంచాయతీ తీర్మానం చేసి ప్రారంభించారు. అప్పటినుండి పిండిప్రోలు గ్రామ ప్రజలతోపాటు చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు శనివారం సంతలో కూరగాయలు నిత్యవసర సరుకులు కొనటం మొదలుకొని మేకలు, గొర్లు క్రయవిక్రయాలు క్రమ క్రమంగా పెరుగుకుంటూ వచ్చాయి 2023-24 సంవత్సరం గాను 21 లక్షలు రూపాయల సంత వేలం పలకగా 2024 డిసెంబర్ నెలలో సర్పంచి పదవి కాలం ముగియటంతో స్పెషల్ అధికారుల పాలనలో అప్పటి ఎంపీఓ రాజేశ్వరి పంచాయతీ కార్యదర్శి బాలాజీ సంత నిర్వాహకులతో కుమ్మక్కై సంత వేలాన్ని అమాంతం తగ్గించారు. 2024.25 సంవత్సరం గాను 14 లక్షలకు సంత వేలం పలకగా 2025.26 సంవత్సరం గాను మండల ఎంపీడీవో సిలార్ సాహెబ్ పంచాయతీ కార్యదర్శి టి.రాము పర్యవేక్షణలో ముందస్తుగా సంత నిర్వాహకులకు సమాచారం ఇచ్చి ఎక్కువమంది వేలంపాటలో పాల్గొనే విధంగా ప్రోత్సహించి సంత వేలాన్ని మంగళవారం ఉదయం 11 గంటలకు ప్రారంభించారు. సుమారు 90 మంది ఒక్కొక్కరు 50 వేలు చొప్పున డిపాజిట్ గట్టి వేలంపాటలో పాల్గొనగా వరంగల్ జిల్లా



నర్సంపేట నగరానికి చెందిన అప్పాల సుదర్శన్ 30 లక్షల 30 వేల రూపాయలకు సంత వేలం కైవసం చేసుకున్నాడు ఏపీడీ నూరుద్దీన్, ఎంపీడీవో సిలార్ సాహెబ్, పిండిప్రోలు పంచాయతీ కార్యదర్శి రాము, తిరుమలాయపాలెం పంచాయతీ కార్యదర్శి సుజాత, బచ్చోడు పంచాయతీ కార్యదర్శి నిఖిల్, పర్యవేక్షణలో పిండిప్రోలు గ్రామ ప్రజల సమక్షంలో వారపు సంత బహిరంగ వేలం ప్రశాంతంగా నిర్వహించారు. సుమారు 30 సంవత్సరాల కాలంలో ఇంత భారీ మొత్తంలో పిండిప్రోలు సంత డిమాండ్ పలకడం గ్రామ ప్రజలు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. సంతలో చిరు వ్యాపారులకు ప్రజలకు కావాల్సిన మౌలిక అవసరాలు కల్పించాలని అధికారులను ప్రజలు కోరారు.

## అరెస్టులకు నిరసనగా ఆశ వర్కర్స్ రాస్తారోకో



**కారేపల్లి,మార్చి 25, (ప్రజా జ్యోతి) :** అక్రమ అరెస్టులను నిరసిస్తూ సింగరేణి మండల పీహెచ్సీ పరిధిలోని ఆశా వర్కర్స్ మంగళవారం రాస్తారోకో నిర్వహించారు. మండల కేంద్రంలోని సినిమా హాల్ సెంటర్ లో వై.రాధా అధ్యక్షతన ఆశా వర్కర్లు రాస్తారోకో చేపట్టారు.ఈ రాస్తారోకోని ఉద్దేశించి సిఐటియు సింగరేణి మండల కన్వీనర్ కే. నరేంద్ర మాట్లాడుతూ కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా ధర్నాకు అనుమతులు ఇచ్చి హైదరాబాద్ కు ఆశా వర్కర్లు రాకుండా పోలీస్ స్టేషన్లో నిర్భందించడం ముందస్తు అరెస్టుల పేరుతో ధర్నాని విఫలం చేసే ప్రయత్నం చేయడం హేయమైన చర్య అని అన్నారు.శాంతియుత ధర్నాపై పోలీసులను ఉసిగొల్పి అక్రమంగా అరెస్టు చేయడం,సమస్యలు పరిష్కరించకపోగా మహిళలపై నిరంకుశంగా వ్యవహరించటం ప్రభుత్వానికి తగదన్నారు.ఇప్పటికైన ప్రభుత్వం ఆశా యూనియన్ నాయకులతో చర్చలు జరిపి వారి సమస్యలు,ఇచ్చిన హామీలను అమలు చేయాలని 18వేలు ఫిక్స్ వేతనం అసెంబ్లీ సమావేశాలలో ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ రాస్తారోకోలో ఆశా వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు వాంకుడోత్ కమల,జంగా కళ్యాణి,ఈసం శ్వరి, మేదరికుమారి, సరస్వతి, దేవి, అచ్చమ్మ,సరోజా,పద్మ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# బెట్టింగులపై ప్రత్యేక దృష్టి : పోలీస్ కమిషనర్ సునీల్ దత్

(మొదటి పేజీ తరువాయి..)

కేసుల పురోగతిపై సమీక్ష జరిపారు. సత్వర పరిష్కారం, సక్రమ విచారణ కోసం సంబంధిత దర్యాప్తు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ... బెట్టింగ్,లోన్ యాప్ కార్యకలాపాలపై పూర్తిగా నిఘాను పెంచాలని, బెట్టింగ్ నిర్వహిస్తున్నారని సమాచారం వస్తే చాలు వెంటనే దాడులు చేయాలని ఆదేశించారు. సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్షల నుండి తప్పించుకోలేరనే భావన నేరస్తుల్లో కలిగించాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు. కీలకమైన కేసుల్లో..కేసు నమోదు నుంచి అభియోగ పత్రాలు దాఖలు వరకు ప్రతి అంశలో కార్యాచరణ ప్రణాళికతో ముందుకు వెళ్లాలని అన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో విధిగా విజబుల్ పోలీసింగ్ అమలు చేయాలని తద్వారా నేరాలు నియంత్రణలో వుంటాయని అన్నారు. ఎట్టి పరిస్థితులలో పోలీస్ కమిషనరేట్ పరిధిలో అక్రమ రవాణా జరుగరాదని, అధికారులు సమన్వయంతో పటిష్టమైన నిఘా పెడుతూ పూర్తిగా కట్టడి చేయాలని పోలీసు అధికారులకు ఆదేశించారు. అదేవిధంగా తీవ్రమైన నేరాలు, పోక్సో, ఎస్సీ ఎస్టీ కేసుల దర్యాప్తుల్లో మరింత నాణ్యత ప్రమాణాలను పాటించాలని, పెండింగ్ ఉన్న ఎఫ్ఎస్ఎల్ రిపోర్ట్స్, పోస్టుమార్టం రిపోర్ట్స్, నేరస్తుల అరెస్టు చేయని కేసులలో నేరస్తులను అరెస్టు చేసి త్వరగా ఇన్వెస్టిగేషన్ పూర్తిచేసి చార్జిషీట్ దఖాలు చేయాలని సూచించారు. అలవాటుగా నేరాలు చేసే నేరస్తులపై హిస్టరీ షీట్లను తెరిచి సరిహద్దు జిల్లాల పోలీస్‌స్టేషన్ల అధికారులతో నిరంతరం సమాచారాన్ని పంచుకుంటూ వారి కదలికలపై నిఘా ఉంచి వారి ద్వారా భవిష్యత్‌లో ఎటువంటి నేరాలు జరగకుండా నివారించాలి. నిర్మానుష్య ప్రాంతాలను అడ్డాలుగా చేసుకొని అసాంఘిక, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని గుర్తించి కేసులు నమోదు చేయాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి రోజూ డ్రంక్ అండ్ డ్రైవ్,ర్యాష్ డ్రైవింగ్ పై తనిఖీలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. సమావేశంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ నరేష్ కుమార్,ట్రైనీ ఐపిఎస్ అధికారి సాయి రిత్విక్, ఏసీపీలు రమణమూర్తి, తిరుపతి రెడ్డి, రహెమాన్, రఘు, వెంకటేశ్, సాంబరాజు, రవి, సర్వర్,శ్రీనివాసులు పాల్గొన్నారు.

# రూ. 188.31 కోట్లతో ఖమ్మం నగర బడ్జెట్ ఆమోదం

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

## 60 డివిజన్ లలో పన్నుల రీ-అసెస్మెంట్ సర్వే నిర్వహణకు చర్యలు

## ప్లాస్టిక్ రహిత ఖమ్మం నగరంగా తీర్చిదిద్దేందుకు కృషిలి

## ఖమ్మం నగరం కార్పోరేషన్ బడ్జెట్ ఆమోదం సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** 2025-26 ఆర్థిక సంవత్సరానికి 188 కోట్ల 31 లక్షల రూపాయలతో ఖమ్మం నగర బడ్జెట్ ఆమోదం పొందినట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం ఖమ్మం నగర పాలక సంస్థ కార్యాలయంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ అధ్యక్షతన నిర్వహించిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, నగర పాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ లతో కలిసి పాల్గొన్నారు. ఖమ్మం నగరపాలక సంస్థ కు సంబంధించి 2025-2026 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ అంచనాలు, ఆదాయ, ఖర్చు వివరాలు, 2024-2025 సవరించిన బడ్జెట్ తదితర అంశాలపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. 2025-2026 ఆర్థిక సంవత్సరానికి ఖమ్మం నగరపాలక సంస్థ కు 188 కోట్ల 31 లక్షల రూపాయలతో బడ్జెట్ ను ఆమోదించడం జరిగింది. ఇంటి పన్ను ద్వారా 33 కోట్ల 92 లక్షలు, సర్ చార్జ స్టాంప్ డ్యూటీ ద్వారా 13 కోట్లు, పన్నేతర ఆదాయం ద్వారా 55 కోట్ల 90 లక్షల ఆదాయం సమకూరుతుందని బడ్జెట్‌లో అంచనా వేయడం జరిగిందని అన్నారు. రాబోయే ఆర్థిక సంవత్సరంలో ఔట్ సోర్సింగ్ సిబ్బంది వేతనాలు, పారిశుధ్య నిర్వహణ, విద్యుత్ చార్జీలు, రుణాల చెల్లింపు, 10% గ్రీన్ బడ్జెట్ కలుపుకొని చార్జీ వ్యయం క్రింద 65 కోట్ల 5 లక్షల రూపాయలను కేటాయించడం జరిగిందని అన్నారు. ఇంజనీరింగ్ విభాగం నిర్వహణ ఖర్చు, సాధారణ పరిపాలన టౌన్ ప్లానింగ్ కు 14 కోట్ల 12 లక్షల రూపాయలు, క్యాపిటల్ ఖర్చు కు 23 కోట్ల 65 లక్షల రూపాయలు కేటాయించడం జరిగిందని అన్నారు. ప్రణాళికేతర నిధులు, ప్రణాళిక నిధులు, ఇతర గ్రాంట్స్ ద్వారా ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో వచ్చే ఆర్థిక సంవత్సరం 78 కోట్ల 72 లక్షల క్యాపిటల్ ప్రాజెక్ట్స్ ఫండ్ బడ్జెట్ అంచనాలను రూపొందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ బడ్జెట్ ప్రాథమిక లెక్కలపై లోతుగా చర్చ పెట్టడం జరిగిందని అన్నారు. ఆస్తి పన్ను వసూలు లక్ష్యాలను పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కార్పోరేషన్ పరిధిలో ఆస్తి పన్ను, ఇతర పన్నులు రీ- అసెస్మెంట్ చేసి ఆదాయ మార్గాలు పెంచేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. కార్పోరేషన్ లో గతంలో ఎక్కడా లేని విధంగా వరదలు వచ్చిన సమయంలో అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు సంయుక్తంగా పని చేశారని కలెక్టర్ ప్రశంసించారు. వరదలు వచ్చిన ప్రాంతాల్లో ఆస్తి పన్ను సడలింపులో సైతం పాలనావర్గం మంచి నిర్ణయం తీసుకుందని కలెక్టర్ అభినందించారు. ఎల్.ఆర్.ఎస్. ద్వారా కూడా కార్పోరేషన్ కు ఆదాయం వస్తుందని, వాటిని సైతం సరిగ్గా వినియోగించేందుకు ప్రణాళికలు తయారు చేస్తున్నామని అన్నారు. టౌన్ ప్లానింగ్, అద్దెల ద్వారా వచ్చే ఆదాయం, పన్నుల వసూలు మొదలగు ఆదాయ మార్గాలు పెంచుకోవడం, గతం కంటే 25 శాతం ఆదాయం పెరిగిందని కలెక్టర్ తెలిపారు. కార్పొరేషన్ లో అధిక ప్రాధాన్యత ఎక్కడ ఉందో పాలక వర్గంలో చర్చ జరిపి ఆ పనులను మొదట చేపట్టాలని అన్నారు. డ్రైయినేజ్ ప్లాన్ పై దృష్టి పెట్టుకోవాలని అన్నారు. ప్రాథమిక అవసరాలకు మొదటి ప్రాధాన్యత కల్పించాలని కలెక్టర్ అన్నారు. పూణే నగరం వెళ్ళి అక్కడ జరుగుతున్న మంచి ప్రాక్టీసెస్ ఇక్కడ అమలుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. అర్బన్ కు ప్రత్యేకంగా ఇద్దరు తహసిల్దార్, ముగ్గురు సర్వేయర్లు ఏర్పాటు చేసే విధంగా ప్రయత్నాలు జరుగుతున్నాయని, నెల రోజులలో ప్రభుత్వం నుంచి ఆమోదం లభిస్తుందని అన్నారు. దూరదృష్టితో మాస్టర్ ప్లాన్ ను తయారు చేస్తున్నామని అన్నారు. భూ గర్భ జలాలు పెంచుకునేందుకు నిర్మించే ప్రతి భవనంలో ఇంకుడు గుంత ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్లాస్టిక్ రహిత ఖమ్మం జిల్లాగా రూపుదిద్దేందుకు ప్రణాళిక బద్ధంగా పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధులకు తప్పనిసరిగా గౌరవం అందించాలని, అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తేనే మంచి ఫలితాలు లభిస్తాయని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడుతూ ఖమ్మం నగరంలో తీగల వంతెన నిర్మాణానికి సంబంధించి పనులు వేగవంతం చేయడంలో భాగంగా స్మశాన వాటిక అభివృద్ధికి ఎంపీ, ఎమ్మెల్సీల నిధులలో భాగంగా 4 కోట్లు కేటాయించాలని మంత్రి ప్రతిపాదనను అందరం ఆమోదించామని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ఖమ్మం పట్టణ రూపు రేఖలు మారిపోయాయని అన్నారు. వీధి దీపాలకు అంచనా మించి ఖర్చు కావడం జరిగిందని, దీనికి గల కారణాలు రివ్యూ చేసుకోవాలని అన్నారు. నగరంలో విపరీతమైన దోమలు ఉన్నాయని, దోమల నియంత్రణకు కేటాయించిన బడ్జెట్ పూర్తి స్థాయిలో ఖర్చు చేయాలని అన్నారు. ప్రతి డివిజన్ లో జరిగే అభివృద్ధి పనుల సమాచారం సంబంధిత ప్రజా ప్రతినిధులకు తప్పనిసరిగా అందించాలని అన్నారు. విలీన పంచాయతీలపైనే దృష్టి పునుకొల్లు నీరజ, మేయర్, ఖమ్మం నగర పాలక సంస్థ సమావేశంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విలీన పంచాయతీల అభివృద్ధిపైనే దృష్టిసారించాలని సూచించారని, మంత్రి ఆదేశాలతో. విలీన పంచాయతీలకే వార్డు బడ్జెట్ అధికంగా కేటాయించామని, ఆ నిధులను ఖర్చు చేస్తామని అన్నారు. రోడ్లపై రోడ్లు నిర్మించమని, డ్రైనేజీలపై డ్రైనేజీలు కట్టమని, రోడ్లు లేని చోట రోడ్లు వేస్తామని, డ్రైనేజీలు లేని చోట డ్రైనేజీలు నిర్మిస్తామని అన్నారు. ప్రజా సమస్యలపై చర్చించేందుకు వచ్చే నెల మొదటి వారంలో మరోసారి కౌన్సిల్ సమావేశం నిర్వహిస్తామని అన్నారు. ఆ సమావేశంలో అందరి కార్పొరేటర్ల నుండి సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూలి కార్పోరేషన్ ఆదాయం పెంచాలనే లక్ష్యంతో ముందుగా 43వ వార్డులో పన్నుల రీ- అసెస్మెంట్ చేయడం ద్వారా 60 లక్షల వరకు ఆదాయం పెరిగిందని, రాబోయే ఆర్థిక సంవత్సరంలో 60 వార్డులలో రీ- అసెస్మెంట్ సర్వే నిర్వహణకు ప్రణాళికలు రూపొందించామని అన్నారు. నగరంలో వ్యాపారాలు నిర్వహించే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ట్రేడ్ లైసెన్స్ కలిగి ఉండేలా, రిజిస్ట్రేషన్ చేసుకునేలా సర్వే చేపడతామని అన్నారు. నగరంలో వాణిజ్య సంస్థలు కేవలం 7 వేలు మాత్రమే రిజిస్టర్ అయ్యాయని, క్షేత్రస్థాయిలో ఈ సంఖ్య అధికంగా ఉన్న నేపథ్యంలో మరోసారి సర్వే చేపట్టడం జరుగుతుందని అన్నారు. నగరంలో 60 డివిజన్లను 5 జోన్ లుగా (నార్త్, సౌత్, ఈస్ట్, వెస్ట్, సెంట్రల్) విభజించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని రాబోయే కౌన్సిల్ సమావేశంలో ప్రజాప్రతినిధుల ముందు ఈ ప్రణాళిక ఉంచుతామని అన్నారు. ప్రతి జోన్ లో రెవెన్యూ అధికారి, పారిశుధ్య ఇన్స్పెక్టర్, డేటా ఎంట్రీ ఆపరేటర్, ఏఈ టౌన్ ప్లానింగ్ ఉండేలా చూస్తామని, చిన్న చిన్న సమస్యలు జోనల్ స్థాయిలో పరిష్కరించేలా చూస్తామని అన్నారు. పారిశుధ్య నిర్వహణ కోసం 131 వాహనాలలో జిపిఎస్ ట్రాకర్, పారిశుధ్య ఇన్స్పెక్టర్లకు జిపిఎస్ వాకి టాకీలు ఏర్పాటు చేశామని, వీటి ద్వారా పారిశుధ్య నిర్వహణ మెరుగుపడిందని అన్నారు. భవిష్యత్తులో జవాన్లకు సైతం వాకి టాకీలు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రతి డివిజన్ కు 2 అదనపు పారిశుధ్య కార్మికులను కేటాయించడం జరుగుతుందని అన్నారు. పారిశుధ్య కార్మికులకు టర్మ్ భీమా అందించామని, రాబోయే సంవత్సరం హెల్త్ బీమా అందిరించేందుకు కృషి చేస్తామని అన్నారు. 19 నూతన ట్రాక్టర్లు, 30 ఆటోలు, 2 గడ్డి కోత యంత్రాలు, 2 డీ సిల్టింగ్ యంత్రాలు, 2 వాక్యూం యంత్రాలు కొనుగోలుకు టెండర్లు పిలిచామని అన్నారు. వారం రోజులలో రోడ్డు స్వీపింగ్ యంత్రం డెలివరీ అవుతుందని అన్నారు. ప్రతి డివిజన్ పరిధిలో అవసరమైన నూతన రోడ్లు డ్రైయిన్ల, నీటి సరఫరా లైను, వీద్యుత్ లైన్ నిర్మాణం కోసం సమగ్ర సర్వే చేపడతామని అన్నారు. అక్రమాల నిర్మూలన కోసం డిసిఎం, డిఆర్ఎఫ్ లతో కలిసి ఒక ప్రత్యేక బృందం ఏర్పాటుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని అన్నారు. నగర పాలక కార్పోరేటర్ కమర్తపు మురళీ మాట్లాడుతూ,లి నగరంలో గ్రౌండ్ ఫ్లోర్ కు అనుమతి తీసుకొని ఆక్రమంగా మూడు నాలుగు ఫ్లోర్లు నిర్మిస్తున్నారని వీటికి కూడా ఆస్తి పన్ను వసూలు చేయాలని సూచించారు. అద్దెల క్రింద మనకు వచ్చే ఆదాయం చాలా తక్కువగా ఉందని, దీనిని పెంచుకోవాలని అన్నారు. కమ్యూనిటీ హాల్స్ ను మరమ్మత్తు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని కోరారు. ఖమ్మం నగరం మాస్టర్ ప్లాన్ కావాలని తెలిపారు. మాస్టర్ ప్లాన్ లేని కారణంగా 10 వేల ఇండ్ల వరకు అనుమతులు లేకుండా ఇంటి పన్ను వసూలు చేయలేక పోతున్నామని అన్నారు. ఖమ్మం కార్పొరేషన్ కు తహసిల్దార్, సర్వేయర్ ఫుల్ టైం అందుబాటులో ఉండాలని అన్నారు. నీటి బిల్లు ప్రతి ఒక్కరు చెల్లించేలా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు, మునిసిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో చెక్ డ్యామ్‌లు మంజూరు


## నాలుగు మండలాల్లో ఆరు చెక్ డ్యామ్‌లను మంజూరు చేసిన మంత్రి పొంగులేటి

## రూ.32.44కోట్లు మంజూరు చేసిన ప్రభుత్వం

**కూసుమంచి, మార్చి 25 (ప్రజా జ్యోతి) :** పాలేరు నియోజకవర్గంలో రైతుల కోసం తెలంగాణ ప్రభుత్వం మరో శుభవార్తను ప్రకటించింది. రైతులు సాగు చేసే పంటలకు సాగునీటిని అందించేందుకు, భూగర్భజలాలను పెంపొందించేందుకు పాలేరు శాసనసభ సభ్యులు తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ గృహనిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చొరవతో నియోజకవర్గం లోని నాలుగు మండలాలకు ఆరు చెక్ డ్యామ్ లను మంజూరు చేస్తూ అనుమతులను మంజూరు చేశారు. నియోజకవర్గంలో ఆరు చెక్ డ్యామ్ ల నిర్మాణానికి రూ.3244.66 లక్షలను ప్రభుత్వం నిధులను విడుదల చేయగా, టెండర్లకు ఆహ్వానించింది. ఎండాకాలంలోనే చెక్ డ్యామ్ లను నిర్మాణం చేస్తే వచ్చే వర్షాకాలానికి చెక్ డ్యామ్ లలో నీళ్ళు నిల్వ ఉంచోచ్చని ప్రభుత్వం భావిస్తోంది. అందుకే రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చొరవతో ప్రభుత్వం నిధులను మంజూరు చేసింది.. పాలేరు నియోజకవర్గంలో సాగునీటి అవసరాల నిమిత్తం చెక్ డ్యామ్ ల నిర్మాణం త్వరగా పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించుట కోసం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చొరవతో టెండర్లు పిలవడానికి అవసరమైన అనుమతులతో జీవోను విడుదల చేసింది.

**నాలుగు మండలాల్లో ఆరు చెక్ డ్యామ్‌లు**

పాలేరు నియోజకవర్గంలోని ఖమ్మం రూరల్ మండలం



GOVERNMENT OF TELANGNA
IRRIGATION & CAD (MI) DEPARTMENT

Memo.No.6602/MI/A2/2024-1, Dated:20-03-2025

Sub: I & CAD Department – Construction of (6) Check dams sanctioned under Palair Constituency – Request to issue necessary permission for calling tenders for taking up of works - Permission accorded - Reg.

Ref: 1.G.O.Ms.No.20, I & CAD (MI) Department, Dated 08-08-2023.
2.From the Chief Engineer (MI), O/o ENC(G), Hyderabad Letter No.CE(I)/Dy.ENC(G)/DCE(P&M)/DEEB/AEE24/CE/KMM, Dt: 13-08-2024

&&&&

In the circumstances reported by the Chief Engineer (MI), Hyderabad in the reference 2nd cited and after careful examination of the matter, Government hereby accord permission to take up the following check dam works and also to call for the tenders which were already sanctioned in the G.O 1st cited.

| S. No | Name of Check dam | Sanctioned Amount (Rs in Lakhs) |
|---|---|---|
| 1 | Construction of Check Dam at Janbad Tanda (V) Raghunadhapalem (M) (sanctioned under Khammam Constituency) which is now altered to under (Khammam(Ruaral)(M) under Palair Constituency. | 638.00 |
| 2 | Construction of Check Dam at Ootavaguthanda (V) Khammam Rural (M) | 675.00 |
| 3 | Construction of Check Dam at Jakkepally (V) Kusumanchi (M) | 579.00 |
| 4 | Construction of check dam at Chennaram (V) Nelakondapalli (M) | 665.00 |
| 5 | Construction of check dam at Painampalli (V) Nelakondapalli (M) | 433.00 |
| 6 | Construction of check dam at Sadashivapalem (V) Nelakondapalli (M) | 254.60 |
| | Total | 3244.60 |

2. The Chief Engineer (MI), Hyderabad shall take necessary action accordingly.

RAHUL BOJJA
PRINCIPAL SECRETARY TO GOVERNEMNT

To
The Chief Engineer (MI),
O/o. the Engineer-in-Chief (General), TG, Hyderabad
SF

// FORWARDED :: BY ORDER //



రెండు, కూసుమంచి మండలంలో ఒక్కటి, నేలకొండపల్లిలో మూడు చెక్ డ్యామ్ లను ప్రభుత్వం మంజూరు చేసింది. ఖమ్మం రూరల్ మండలంలో జాన్ బాద్ తండా రూ. 638.00లక్షలు, ఊటావాగుతండాలో రూ. 675.00 లక్షలు, కూసుమంచి మండలంలోని జక్కేపల్లి గ్రామంలో పాలేరు వేటి పై రూ. 579.00లక్షలు, నేలకొండపల్లి మండలంలోని చెన్నారంలో పాలేరు వేటి పై 665.00 పైనంపల్లిలో పాలేరు వేటి పై రూ. 433.00లక్షలు, సదశివాపాలెం గ్రామంలో వాగుపై చెక్ డ్యామ్ నిర్మాణానికి రూ. 254.60 లక్షలు మొత్తం రూ.3,244.60లక్షలను ప్రభుత్వం మంజూరు చేసింది.

**హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు**

పాలేరు నియోజకవర్గం లోని మూడు మండలాలకు ఆరు చెక్ డ్యామ్ లను నిర్మాణం చేసేందుకు ప్రభుత్వం నిధులను మంజూరు చేయడంతో రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆనందం వ్యక్తం చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. రైతుల పక్షాన నిలబడి భారీగా నిధులు మంజూరు చేసిన తెలంగాణ ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

## భద్రాద్రికి కొత్త శోభ

**(మొదటి పేజీ తరువాయి)**

ఆలయ అభివృద్ధికి ఎలాంటి ఆటంకం ఉండదని భద్రాద్రి ఆలయం భక్తులతో మరింత శోభిల్లుతోందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. మంత్రి తుమ్మల చొరవతో సీఎం రేవంత్ రెడ్డి భూసేకరణకు కావలసిన నిధులను మరుసటి రోజు విడుదల చేసి ఆలయ అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. భద్రాద్రి ఆలయ అభివృద్ధికి నిధులు విడుదల చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

**నవ భద్రాద్రి...**

భారతదేశానికి తలమానికంగా దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాద్రి అభివృద్ధికి అడుగులు పడుతున్నాయి. అనేక ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న భూసేకరణ సమస్యకు ఎట్టకేలకు మంత్రి తుమ్మల పరిష్కారం చూపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో నవ భద్రాద్రి దిశగా తుమ్మల కృషి చేస్తున్నారు. భూ సేకరణ తరువాయి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నారు. దక్షిణ అయోధ్యగా భద్రాద్రి ఆలయ కీర్తి ధ్వనించేలా అభివృద్ధి చేయనున్నారు.

**నమూనాలు సిద్ధం...**

శ్రీరామచంద్రుడి ఆలయ అభివృద్ధికి శరవేగంగా అడుగులు పడుతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పర్యవేక్షణలో భద్రాద్రి ఆలయం నూతన శోభ సంతరించుకొనుంది. ఆగమ పండితులు రూపొందించిన నమూనాలు మరియు సూచనల ప్రకారం అభివృద్ధి పనులను ప్రారంభించాలి అని మంత్రి తుమ్మల అధికారులను ఆదేశించారు. శరవేగంగా భూసేకరణ పనులు పూర్తిచేయాలని సూచించారు. యుద్ధ ప్రాతిపదికన షాపులు, ఇల్లు షిఫ్టింగ్ చేసేలా ఆదేశాలు జారీ చేశారు. శ్రీరామనవమి వేడుకలు అనంతరం నమూనాల ప్రకారం అత్యద్భుతంగా భద్రాద్రి ఆలయ పునర్నిర్మాణానికి అడుగులు పడనున్నాయి. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా భద్రాద్రి ఆలయ పునర్నిర్మాణానికి శ్రీకారం చుట్టనున్నారు. దీనితో రాష్ట్ర ప్రజల కల సాకారం కానుంది.

## ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న కారు.. వ్యక్తికి తీవ్రగాయాలు



**కూసుమంచి, మార్చి 25, (ప్రజా జ్యోతి) :** ఎదురెదురుగా వస్తున్న కారు, బైక్ ఢీకొన్న ప్రమాదంలో ఒ వ్యక్తి తీవ్రంగా గాయపడిన ఘటన కూసుమంచి మండలంలో మంగళవారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి పాలేరు గ్రామానికి చెందిన వల్లపు వెంకన్న అతని ద్విచక్ర వాహనంపై పాలేరు వైపు వెళ్తుండగా, జుజ్జుల్ రావు పేట గ్రామ శివారులోని జాతీయ రహదారి అండర్పాస్ బ్రిడ్జి కింద ఎదురుగా వస్తున్న కారు అతని ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో బైక్ పై ప్రయాణిస్తున్న వెంకన్న కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. ఘటనా స్థలానికి చేరుకున్న స్థానికులు 108 సాయంతో ఖమ్మం ఆసుపత్రి కి తరలించారు.

## గిరిజనుల సంస్కృతీ వారసత్వాలకు వేదికగా ట్రైబల్ మ్యూజయం

**(మొదటి పేజీ తరువాయి)**

హస్తకళలను, ప్రజా గీతాలను, ఆచార వ్యవహారాలను ప్రత్యేకంగా ప్రదర్శించేందుకు ఉపయోగపడుతుందన్నారు. భద్రాచలంలో శ్రీరామనవమి వేడుకల సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డిగారి చేతుల మీదుగా మ్యూజియంను ప్రారంభిస్తామని వెల్లడించారు. భద్రాచలం రామాలయం ఒక పవిత్ర క్షేత్రంగా ప్రసిద్ధి చెందింది. దేశం నలుమూలల నుంచి భక్తులు ఇక్కడికి వచ్చి దర్శనం చేసుకుంటున్నారు. ట్రైబల్ మ్యూజియం ఏర్పాటుతో భద్రాచలం పర్యాటక కేంద్రంగా మరింత అభివృద్ధి చెందుతుంది. ఇది స్థానిక గిరిజనులకు ఉపాధి అవకాశాలను కల్పిస్తుందని మంత్రి తెలిపారు. గిరిజన సంస్కృతి పరిరక్షణ ప్రభుత్వ బాధ్యత అని పేర్కొంటూ, "గిరిజనుల జీవన విధానం, వారి సంప్రదాయాలు క్రమంగా మాయమవుతున్నాయి. మన వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు అందించడానికి ఇలాంటి మ్యూజియం ఎంతో అవసరం" అని మంత్రి అన్నారు. గిరిజన కళాకారుల ప్రతిభను ప్రపంచానికి చాటేందుకు, వారి చేతిపనులకు విస్తృత మార్కెట్‌ను అందించేందుకు ఈ మ్యూజియం దోహదపడుతుంది. భద్రాచలం చుట్టుపక్కల ఉన్న గిరిజన గ్రామాల అభివృద్ధికి ఇది ఒక కీలకమైన అడుగు అని ఆయన పేర్కొన్నారు.రైటప్‌లి భద్రాచలం ట్రైబల్ మ్యూజియం బ్రోచర్‌ను మంగళవారం నాడు శాసనసభ ఆవరణలో రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క గారు విడుదల చేశారు.

# నిరుపేదలకు ఆపద్బాంధవుడు సయ్యద్ ఇమామ్

### మదార్ సాబ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కుల, మతాలకు అతీతంగా నిత్యవసర సరుకులు పంపిణీ



**తిరుమలాయపాలెం, మార్చి 25, ప్రజా జ్యోతి :** ఆపదలో ఉన్న నిరుపేదలను ఆదుకోవడంలో సయ్యద్ ఇమామ్ ముందు వరుసలో ఉంటాడు, తన తండ్రి పేరు మీద హల్ హజ్ మదర్ సాహెబ్ ట్రస్ట్ ఏర్పాటు చేసి ఆపదలో ఉన్న నిరుపేదలకు ఆపద్బాంధవుడు లాగా తన వంతు సహాయం అందిస్తూ వారికి చేదోడువాదోడుగా ఉంటూ ఎంతోమంది మేధావుల రాజకీయ నాయకుల అధికారుల మన్ననలను సొంతం చేసుకున్నాడు. మండల పరిధిలోని గోల్ తండా గ్రామపంచాయతీ శివారు జింకల గూడెం గ్రామానికి చెందిన సయ్యద్ ఇమామ్ చిన్నతనంలోనే తన తండ్రి కష్టపడి సయ్యద్ ఇమామ్ ను చదివించాడు ఆయన బాల్యం మండల పరిధిలోని జల్లేపల్లి స్కూల్లో విద్యాభ్యాసం నిర్వహించగా అనంతరం హైదరాబాదు నగరంలో రియల్ ఎస్టేట్ వ్యాపారంలో తనదైన ముద్ర వేసుకొని ఉన్నత శిఖరాలకు ఎదిగాడు ఎంత ఎదిగిన జన్మనిచ్చిన తల్లిదండ్రులను, సొంత ఊరు, విద్యాభ్యాసం నేర్పిన పాఠశాలను మర్చిపోకుండా తన తండ్రి పేరు మీద ట్రస్ట్ ఏర్పాటు చేసి ఎంతోమంది విద్యార్థులకు నిరుపేదలకు తన వంతు సహకారం అందిస్తూ వస్తున్నాడు. గత సంవత్సరం ఖమ్మం జిల్లాలో వచ్చిన భారీ వరదలకు తిరుమలాయపాలెం మండలం రాకాసి తండా పూర్తిగా ఆకేరే వరద ఉధృతిలో గ్రామం పూర్తిగా కొట్టుకుపోగా నిరాశయులుగా ఉన్న రాకాసి తండా ప్రజలకు తన వంతు సహాయంగా మొదటిసారిగా వారిని గుర్తించి నిత్యవసర సరుకులు పంపిణీ చేయగా ఆయనను ఆదర్శంగా తీసుకున్న ఎంతోమంది స్వచ్ఛంద సంస్థలు వారికి ప్రోత్సాహం ఇచ్చారు. ఈ సంవత్సరం మండల పరిధిలోని సుమారు 1000 మందికి తొమ్మిది రకాల నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తూ పేద ప్రజలకు ఆపద్బాంధవుడుగా నిలిచాడు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాలేరు ఆత్మ కమిటీ చైర్మన్ జిల్లా కాంగ్రెస్ నాయకులు చావా శివరామకృష్ణ హాజరై నిరుపేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ఎంతోమంది ఉన్నత స్థాయి కలిగి ఉన్నా కొంతమందికే సేవా దృక్పథం కలిగి ఉంటుందని అలాంటి కోవకు చెందన సయ్యద్ ను ఎంతో అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక అదనపు ఎస్ఐ రామలింగారెడ్డి, చింత వీరారెడ్డి, గ్రామ పెద్దలు సయ్యద్ పెద్ద మదర్ సాహెబ్, మండల మైనార్టీ కాంగ్రెస్ నాయకులు సయ్యద్ సైదా, సిపిఎం నాయకులు షేక్ ఇమామ్, మైనార్టీ కాంగ్రెస్ నాయకులు సయ్యద్ ఇమామ్, మాజీ సర్పంచ్, కరీం ట్రస్ట్ కో చైర్మన్ సిలార్, షేక్ ఖాసిం రాజ్బి, సయ్యద్ కాసిఫ్, టిఆర్ఎస్ నాయకులు షేక్ చందు, కాంగ్రెస్ నాయకులు షేక్ కరీం, మండల కాంగ్రెస్ నాయకులు వెన్నం సుధాకర్ రెడ్డి, సయ్యద్ అబ్దుల్ కరీం తదితరులు పాల్గొన్నారు.

# మత్స్య అభివృద్ధికి యాజమాన్య పద్ధతులపై మత్స్యకారులకు అవగాహన సదస్సు



**కుసుమంచి, మార్చి 25 (ప్రజా జ్యోతి) :** మత్స్య పరిశోధన స్థానం, పాలేరు, పి.వి నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయము హైదరాబాదు వారి ఆధ్వర్యంలో, మత్స్య శాఖ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాదు వారి సహకారంతో, భారతీయ వ్యవసాయ మరియు పరిశోధన మండలి, న్యూఢిల్లీ వారి ఆర్థిక సహకారంతో, ఖమ్మం జిల్లా, తెలంగాణ ఎస్టి (షెడ్యూల్ ట్రైబ్) మత్స్య కారులకు జరుగుతున్న జలాశయాలలో మత్స్య అభివృద్ధి: యాజమాన్య పద్ధతులు అను అంశంపై 3 రోజుల నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమం (1వ బ్యాచ్) 2వ రోజు కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన శ్రీ బి. లవ కుమార్ గారు సీనియర్ సైంటిస్ట్ అండ్ హెడ్ (రిటైర్డ్), కృషి విజ్ఞాన కేంద్రం, గడ్డిపల్లి మాట్లాడుతూ మత్స్య పరిశోధన స్థానం వారు కల్పిస్తున్న ఈ శిక్షణ కార్యక్రమాన్ని తెలంగాణ రైతులందరూ సద్వినియోగపరుచుకుని భవిష్యత్తులో మన తెలంగాణ రాష్ట్రాన్ని ఆక్వా హబ్ కేంద్రంగా తీర్చిదిద్దడంలో సహకరించగలరని తెలిపారు.అదేవిధంగా జలాశయాలలో స్టాకింగ్ చేయడం కోసం వాడే వివిధ రకాలైన చేప పిల్లల ఎంపికలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి మరియు రిజర్వాయర్ మేనేజ్మెంట్ గురించి మత్స్యకారులకు క్లుప్తంగా వివరించారు. డాక్టర్ ఎం. శ్యామ్ ప్రసాద్, సీనియర్ శాస్త్రవేత్త మరియు హెడ్ గారు మాట్లాడుతూ జలాశయాలలో మత్స్య అభివృద్ధి: యాజమాన్య పద్ధతులు అను అంశంపై జరుగుతున్న ఈ శిక్షణ కార్యక్రమాన్నిమనతెలంగాణమత్స్యకారులందరూ సద్వినియోగపరచుకోవాలని తెలిపారు. శ్రీ పి శాంతన్న పీహెచ్డీ స్కాలర్, కాలేజ్ ఆఫ్ ఫిషరీస్ సైన్స్, ఆంధ్రప్రదేశ్ ఫిషరీస్ యూనివర్సిటీ, ముత్తుకూరు నెల్లూరు గారు జలాశయాలలో చేపలు పెంచే విధానాలైన పంజరాలలో చేపల పెంపకం మరియు దడిలలో చేపల పెంపకం అను రెండు అంశాల గురించి ఖమ్మం జిల్లా షెడ్యూల్డ్ ట్రైబ్ మత్స్యకారులకు సంక్షిప్తంగా వివరించారు. బి. రవీందర్ మత్స్య శాస్త్రవేత్త జలాశయాలలో చేపల పట్టుబడి కోసం వాడే వివిధ రకాల వలల గురించి, వలల తయారీలో వాడే వివిధ రకాల పనిముట్ల గురించి మరియు ఫ్లోటర్స్ గురించి క్లుప్తంగా వివరించి క్షేత్రస్థాయిలో వారి స్వాహస్తాలతో చేపలు పట్టడానికి వాడే వివిధ రకాలైన వలలను తయారు చేయించారు. ఈ కార్యక్రమంలో మత్స్యకారులు ఖమ్మం జిల్లా నుంచి 25 మంది పాల్గొన్నారు.

# మాజీ జెడ్పీటీసీ కట్టా అజయ్ కుమార్‌ని పరామర్శించిన : బి అర్ ఎస్ మండల నాయకులు



**కల్లూరు, మార్చి 25 (ప్రజా జ్యోతి) :** కల్లూరు మండలం మాజీ జెడ్పిటిసి బిఆర్ఎస్ ప్రముఖ నాయకులు కట్టా అజయ్ కుమార్ కి ఇటీవల హైదరాబాద్ హాస్పిటల్లో కిడ్నీ సంబంధిత శాస్త్ర చికిత్స జరుగగా మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకట వీరయ్య హైదరాబాద్ హాస్పిటల్లో పరామర్శించారు.అజయ్ కుమార్ కల్లూరు మండలం లోని వారి స్వగృహం పోచవరం గ్రామానికి రాగ,విషయం తెలుసుకున్న మండల పరిధి వివిధ గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు ముఖ్య నాయకులు వారి నివాస గృహానికి వెళ్లి పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.త్వరగా కోలుకోవాలని కాంక్షించారు.ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ లు నర్వనేని అంజయ్య,చావా వేంకటేశ్వర రావు,మాజీ సొసైటీ చైర్మన్ పెద్దబోయిన మల్లేశ్వరరావు, సీనియర్ నాయకులు దేవరపల్లి భాస్కర్ రావు,మాజీ జెడ్పిటిసి మేకల కృష్ణ,మాజీ సర్పంచ్ లు , మాజీ ప్రజా ప్రతినిధులు రావి సూర్యనారాయణ,గంగవరపు వెంకటేశ్వరరావు,సింగిసాల ప్రసాద్,సరాబు వేంకటేశ్వరరావు, కొరకొప్పు ప్రసాద్,కుక్కా అంజారావు,చల్లగుండ్ల వెంకటేశ్వరరావు,కళ్యాణపు కొండలరావు,చింతలపూడి బారిష్టర్,పుసునూరి శ్రీనివాసరావు, ఏ ఏం సి మాజీ డైరెక్టర్ కట్టా అర్లప్ప,బీవీ.పెద్దబోయిన నారాయణ రావు,చల్లగుళ్ళ వేంకటేశ్వర రావు,తాళ్లూరి అచ్చయ్య,రాఘవరావు,గోపాల్ , నల్లగట్ల పంతులు,జి.వీ.భాణోత్ రాందాస్ నాయక్,నల్లగట్ల ప్రకాశం, భాణోత్ నేపాల్ ,పలు గ్రామాల ముఖ్య నాయకులు,కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.